


మనం
మెదక్ | సంగారెడ్డి సిద్దిపేట
మంగళవారం | 31 | మార్చి | 2026 | పేజీలు 5 | www.manamepaper.com


## సంగారెడ్డి సబ్- డివిజినల్ పోలీసు

# కార్యాలయం ప్రారంభం

### హాజరైన ఎస్పీ పరితోష్ పంకజ్



సంగారెడ్డి జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ పక్కన నూతన సంగారెడ్డి ఉపవిభాగ పోలీసు కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా సంగారెడ్డి ఉపవిభాగ పోలీసు నూతన కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.

*-సంగారెడ్డి మార్చి 30 మనం న్యూస్ ప్రతినిధి*



# ప్రజావాణికి 50 ఆర్జీలు

ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని,ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి,పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతితో కలిసి కలెక్టర్ జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.

సంగారెడ్డి, మార్చి 30 మనం న్యూస్ ప్రతినిధి : ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రతి ఆర్జికి ప్రాధాన్యత నిచ్చి సంబంధిత శాఖల అధికారులు నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారం చూపాలన్నారు. ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలన్నారుప్రజావాణిలో రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి, పంచాయతి, వ్యవసాయ, మహిళా శిశు సంక్షేమం, బీసీ అభివృద్ధి శాఖలు, నీటి పారుదల, ట్రాన్స్పోర్ట్, అనిమల్ హస్బెండ్రి, మున్సిపాలిటీలు, ఉపాధి తదితర శాఖలకు సంబంధించి 50 ఆర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ పోగొట్టుకున్నారా?

### సిఇఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయండి

**పోర్టల్ ద్వారా 219 మొబైల్స్ రికవరీ చేసి బాధితులకు అందజేత**

**మొబైలు రికవరీలో కీలకంగా వివాహరించిన సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ**



సంగారెడ్డి మార్చి 30 మనం న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన "మొబైల్ రికవరీ మేళా"లో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సెల్ ఫోన్ బాధితులకు రికవరీ చేసిన మొబైల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల రికవరీ కోసం గత నెల రోజులుగా జిల్లా ఐటీ సెల్, సైబర్ సెల్, ఎస్–న్యాబ్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రత్యేక దృష్టి

- మిగతా 2లో..

# దత్తగిరి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

ఝరాసంగం, మనం న్యూస్, మార్చి30 : సనాతన ధర్మ పరిరక్షణ, విశ్వ మానవ ధర్మ ప్రచారం, పేదలకు వైదిక విద్య అందించడం, ప్రభుత్వ వైద్యశాలకు ఉచితంగా కోట్లు విలువచేసే భూదానం, గోసేవ, నిత్యం

- మిగతా 2లో..



# సెల్ ఫోన్ పోగొట్టుకున్నారా?





మొదటి పేజీ తరువాయి

సారించి మన రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 219 సెల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. వాటిని ఈ రోజు "మొబైల్ రికవరీ మేళా" ద్వారా బాధితులకు అందజేస్తున్నామన్నారు. ఈ రోజుల్లో మొబైల్ ఫోన్ లేకుండా చిన్న లావాదేవీ కూడా జరగని పరిస్థితి, బ్యాంక్ ఖాతాలు, పాస్‌వర్డ్లు వంటి రహస్య సమాచారాన్ని మొబైల్‌లో భద్రపరుస్తున్నారని, ఈ నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు మొబైల్ ఫోన్లను దొంగిలించి, వీక్ పాస్‌వర్డ్స్‌ను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా డబ్బులు దోచుకుంటున్నారని అన్నారు. మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం ఫోన్ మాత్రమే కాకుండా వ్యక్తిగత సమాచారంతో పాటు, డబ్బులు కూడా కోల్పోతున్నారని తెలిపారు. సెల్ ఫోన్ దొంగతనాలను నివారించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ ద్వారా 17 మే 2023న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు లభిస్తున్నాయని ఎస్పీ తెలిపారు. ఎవరైనా మొబైల్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా వెంటనే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో మొబైలు బ్లాక్ చేసి, సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు, దొంగిలించిన ఫోన్లను, మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని, దొంగిలించబడిన ఫోన్ అని తెలియక, కొనుగోలు చేసిన అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారు అన్నారు. ఏ షాప్ యజమానులైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ స్పెషల్ టీమ్స్ ఇంచార్జ్ సదా నాగారాజు ఇన్స్పెక్టర్ ఐటి సెల్, సైబర్ సెల్ సిబ్బంది భవానీ, ఇర్ఫాన్ అలీ, హరి కృష్ణ, స్నేహిత, రాజలింగం, సంతోష్, మమత, రవి, సంజీవ్, ఉదయ్, అన్నపూర్ణ, భారతి, విజయ్ తదితర ఐటి సెల్ సిబ్బంది కీలకంగా వ్యవహరించారని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

### 15 వ వార్డులో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారబించిన నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి మార్చి 30 మనం న్యూస్ ప్రతిని ధి : సంగారెడ్డి పట్టణంలోని 15వ వార్డు రాజంపేట్ భవాని మందిర్ వద్ద కౌన్సిలర్ సుష్మిత ప్రశాంత్ ఆధ్వర్యంలో మహేశ్వర మెడికల్ కాలేజీ సహకారంతో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీఐఐ సీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ హెల్త్ క్యాంప్‌లో వైద్యులు రోగులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలను వినియోగించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ ,కౌన్సిలర్ లు సంగీత మహేష్, వీణా కిరణ్, వంశీ, శ్రీకాంత్ గౌడ్, సతీష్ రెడ్డి నాయకులు కూన సంతోష్ , మహేష్. ముదిరాజ్ , కసిని రాజు, రాజంపేట శ్రీను, ఆరిఫ్, శాంతి కుమార్, చిత్తరీ యాదగిరి వైద్య సిబ్బంది , ప్రజలు పాల్గొన్నారు.

## మల్లన్న జాతరలో పాల్గొన్న జిన్నారం మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి

ఐడిఏ బొల్లారం, మార్చి,30,(మనం న్యూస్) : గడ్డపోతారం మునిసిపల్ పరిధిలో ఉన్న మాదారం గ్రామం మల్లన్న జాతరలో ముఖ్య అతిథిగా జిన్నారం మాజీ జెడ్పీ టి సీ కోలన్ బాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు . మల్లన్న దేవుని కృపాతో ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని ఆయన కోరారు .అనంతరం ఆలయ ధర్మకర్త వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ,గద్దె గణేష్ ,గడ్డపోతారం మునిసిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్ ,కౌన్సిలర్లు మలేష్, గణేష్ సింగ్ 'రాజు ,నరేందర్ ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## దత్తగిరి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

మొదటి పేజీ తరువాయి

ఆధ్యాత్మిక చింతనతో కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవాభావంతో ముందుకు సాగుతున్న బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ అభినందనీయులని రంగంపేట (బసవకళ్యాణ్) పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి పేర్కొన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్‌లోని శ్రీ దత్త క్షేత్రాన్ని ఆయన సందర్శించారు. వారికి ముందుగా ఆలయ రాజు గోపురం వద్ద శ్రీపాద స్వామి వైదిక పాఠశాల విద్యార్థుల బృందం వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జ్యోతిర్లింగాలు, దత్తాత్రేయ స్వామి, ఆదిశంకరాచార్యుల అద్దాల మండపం, పంచవృక్షాలు, గోమందిరం తదితర మందిరాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్‌ను శ్రీ మాధవానంద సరస్వతి పూలమాలశాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, ఆనందగిరి మాత, నందిని గిరి, భక్తులు పాల్గొన్నారు.




## సంగారెడ్డి సబ్- డివిజినల్ పోలీసు కార్యాలయ ప్రారంభం

సంగారెడ్డి మార్చి 30 మనం న్యూస్ ప్రతినిధి: ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయం సిబ్బంది కార్యకలాపాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉండటంతో పాటు ప్రజల సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని, ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ అవుతాయని అన్నారు. పోలీసు శాఖలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, డీసీఆర్బీ డిఎస్పీ సురేందర్ రెడ్డి, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ రమేష్, రాము నాయుడు, రామకృష్ణ రెడ్డి, కిరణ్ కుమార్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, అనిల్, సబ్- డివిజినల్ పోలీసు అధికారులు, డిఎస్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ నూతన నగల షోరూమ్ ప్రారంభం

**ప్రారంభించిన టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**



సంగారెడ్డి మార్చి 30 మనం న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి పట్టణం లో నూతనంగా ఏర్పాటు చేసిన మలబార్ గోల్డ్ షో రూం ను సోమవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. నిర్మలా జగ్గారెడ్డి కి స్వాగతం పలికిన షో రూమ్ నిర్వాహకులు , శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం షోరూమ్ లో నగలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంగారెడ్డి లో మలబార్ షోరూం ఏర్పాటు చేయడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్. కౌన్సిలర్ సంగీత మహేష్, నాయకులు కూన సంతోష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సరదాగా కాసేపు ఈత

### శారీరక, మానసిక సామర్థ్యం దృఢంగా ఉంటుంది

### యువ నాయకుడు బస్వరాజు

మనం న్యూస్ వట్పల్లి మార్చ్ 30:- వేసవిలో ఎండ తాపానికి తట్టుకోలేక, సరదాగా ఈత నేర్చుకోవడానికి యువత, చిన్నారులు ఇష్టపడుతారు. రేగోడ్ మండలంలోని జగిర్యాల గ్రామ వ్యవసాయ క్షేత్రంలో పదుల సంఖ్యలో యువకులు సరదాగా ఈత నేర్చుకుంటున్న సందర్భంగా యువనేత బస్వరాజు యువత తో ఈత కొలనులో వారితో ఎంజాయ్ చేస్తూ సలహాలు సూచనలు అందించారు. వేసవి వస్తుందంటే చిన్నారులకు, విద్యార్థులకు చెప్పలేనంత ఆనందం పుస్తకాలను పక్కన పెట్టి ఆటలు, ఊర్లో వుండే బావులవద్ద సందడి సందడి చేస్తారు. ఈత కొట్టడం ద్వారా శరీరానికి మంచి వ్యాయామంగా ఉపయోగపడుతుందని ప్రతి రోజు 30 నుంచి 45 నిమిషాల పాటు ఈత సాధనతో అనేక వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు, వరదలు, విపత్తుల సమయాల్లో తోటివారిని రక్షించేందుకు, తమను తాము కాపాడుకునేందుకు ఈ నైపుణ్యం దోహదపడుతుంది. ఈత అలవాటు ఉన్నవారి శారీరక, మానసిక సామర్థ్యం దృఢంగా ఉంటుంది. ఈ ఆనందం వెంటే విషాదాలు పొంచి ఉంటాయి. ఈత సరదా విషాదం కాకుండా తల్లిదండ్రులకు దుఃఖాన్ని మిగిల్చే విధంగా ఉండరాదని పలు జాగ్రత్తలు పాటిస్తే బావుంటుంది అంటూ బస్వరాజు పేర్కొన్నారు.





## గుమ్మడిదల వైస్ చైర్మన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అభిమానులు

గుమ్మడిదల ( మనం న్యూస్) మార్చి 30: ప్రముఖ పారిశ్రామికవేత్త సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సతీమణి గుమ్మడిదల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సంధ్యా గోవర్ధన్ రెడ్డికి అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ దశరథ, కౌన్సిలర్లు మురళి, కిషన్, సంజీవరెడ్డి, రాజశేఖర్, చక్రపాణి, విజయలక్ష్మి, జైపాల్ రెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతాం

### మున్సిపల్ చైర్మన్: కుమార్ గౌడ్



గుమ్మడిదల ( మనం న్యూస్ ) మార్చి 30: గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం నాడు 11, 12 వార్డులలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ విస్తృతంగా పర్యటించారు. వివిధ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన కాలనీవాసులతో నేరుగా మాట్లాడి తాగునీటి సరఫరా లో ఎదురవుతున్న సమస్యలను డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వలన అపరిశుభ్రంగా ఉన్న కాలువలను ఆయన పరిశీలించారు. వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని డ్రైనేజీ మంచినీటి వ్యవస్థ మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా అందరమూ ఐకమత్యంగా ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు, అధికారులతో సమన్వయం చేసి పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల సత్యనారాయణ, కాలనీవాసులు, సి కె జి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాము

### గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ : కుమార్ గౌడ్

నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ అన్నారు సోమవారం నాడు గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం 5 వ వార్డులో వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి మరియు కమిషనర్ దశరథ తో కలిసి నీటి బోర్ పనులకు శంకుస్థాపన చేశారు వేసవిలో నీటిని అందరూ పొదుపుగా వాడుకోవాలని నీటిని వృథా చేయవద్దని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పలువురు వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా వివాదం

### ఎంపీవోపై తీవ్ర ఆరోపణలు



సంగారెడ్డి మార్చ్ 30 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా కంది మండలం బేగంపేట్ గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారం తీవ్ర వివాదంగా మారింది. గ్రామ సర్పంచ్ జంగారి ఉమా సాయిగౌడ్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తూ, వాటర్ ట్యాంక్ సమీపంలోని ప్రభుత్వ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. సర్పంచ్ వివరాల ప్రకారం, గ్రామానికి కీలకమైన వాటర్ ట్యాంక్ ప్రభుత్వ భూమిలో ఉండగా, దాని పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని కొందరు వ్యక్తులు సెక్రటరీ సంతకాలను ఫోర్జరీ చేసి డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేసుకుని ఇంటి నిర్మాణం ప్రారంభించారు. ఈ విషయంపై 14-02-2022న గ్రామ పంచాయతీ తీర్మానం చేయడంతో పాటు, 2023 నుంచి పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదని తెలిపారు. 02-03-2026న ఇచ్చిన ఫిర్యాదుపై విచారణకు ఆదేశాలు జారీ కావడంతో ఎంపీవో స్థలాన్ని పరిశీలించి అక్రమం జరిగినట్లు గుర్తించినప్పటికీ, రాజకీయ ఒత్తిళ్లకు లోనై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని సర్పంచ్ ఆరోపించారు. నిజ నిజాలు వెలుగులోకి తీసుకురావాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఎంపీవో అక్రమాలను ప్రోత్సహిస్తున్నారని కూడా తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రస్తుతం కూడా నిర్మాణ పనులు కొనసాగుతుండటంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫోర్జరీ ద్వారా ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, అక్రమ నిర్మాణాన్ని వెంటనే కూల్చివేసి ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని సర్పంచ్ జంగారి ఉమా సాయిగౌడ్ జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.



## సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్

గుమ్మడిదల ( మనం న్యూస్ ) మార్చి 30: గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి 21వ వార్డులో సిసి రోడ్డు పనులకు ఆయన సోమవారం నాడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చేయంగా పనిచేస్తున్నామని అభివృద్ధి కొరకై పాలకవర్గమంతా కలిసి అహర్నిశలు శ్రమిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, దశరథ, వార్డ్ కౌన్సిలర్లు రాజశేఖర్, కుమార్ గౌడ్, విజయలక్ష్మి, జైపాల్ రెడ్డి, నాయకులు హుస్సేన్, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంపెనీల కోసం పేదల అసైన్మెంట్ భూములు గుంజుకుంటారా

**పేద రైతులపై అధికారుల దౌర్జన్యం ఆపకపోతే పోరాటం తప్పదు**

**మాందాపూర్ రైతులకు అండగా సిపిఎం ఎర్రజెండా..**

**రైతుల నుండి బలవంతపు భూసేకరణ ఆపాలి**

**2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి**

**పాత పట్టా పాస్ పుస్తకం పొజిషన్ లో ఉన్న ప్రతి రైతు భూమిని ఆన్లైన్లో ఎక్కించాలి..**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ ప్రభుత్వానికి డిమాండ్**



మనం న్యూస్ కొండాపూర్ 30 మార్చి : కొండాపూర్ మండలం మాందాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 22లో గల సుమారు 300 ఎకరాల పేద రైతుల అసైన్మెంట్ భూములను కంపెనీలకు ఇచ్చేందుకు చూస్తున్నారు. ఈరోజు గ్రామంలో రైతులతో రెవెన్యూ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ గారు మాట్లాడుతూ 2006 సంవత్సరంలో సుమారు 130 ఎకరాల భూమికి అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ యూపీఏ ప్రభుత్వం చైర్మన్ సోనియాగాంధీ చేతుల మీదుగా పేద రైతులకు పట్టాలు పంపిణీ చేశారని అన్నారు.. ఆ భూములకు కొత్త పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వలేదని, ఆన్లైన్లో ఎక్కించలేదని అన్నారు. తర్వాత ఆందోళన చేయడంతో కొంత మందికి కొత్త పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చినా తర్వాత వాటిని క్యాన్సల్ చేశారని అన్నారు.. పేదలు రైతుల సమస్యలు పరిష్కరించాలని అధికారుల చుట్టూ ఏళ్ల తరబడి తిరిగిన పరిష్కారానికి నోచుకోలేదని అదే బడాబాబుల కంపెనీలకు భూములు ఇవ్వాలంటే క్షణాల్లో ఇచ్చేస్తున్నారని అన్నారు.. మన్మోహన్ సింగ్ సోనియాగాంధీ చేతుల మీదుగా ఇచ్చిన ఆన్లైన్లో లేని 130 ఎకరాల భూములకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వమని రెవెన్యూ అధికారులు చెప్పడం దుర్మార్గమని అన్నారు. ఆన్లైన్లో ఎక్కించడం కొత్త పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వడం ఎవరి బాధ్యత అని అన్నారు రెవెన్యూ అధికారులు తప్పుచేసి పేద రైతులకు నష్టం చేస్తారని అన్నారు.. పాత పట్టా పాస్ పుస్తకాలు ఉన్న, పొజిషన్లో ఉన్న ప్రతి రైతు భూమిని ఆన్లైన్లో ఎక్కించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల కోసం భూములు తీసుకుంటే బలవంతంగా రైతుల నుండి గుంజుకోవద్దని రైతులను మెప్పించి తీసుకోవాలని అన్నారు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకవేళ రైతుల సిద్ధపడితే భూములు కోల్పోతున్న ప్రతి రైతు కుటుంబాల నుండీ పర్మినెంట్ ఉద్యోగాలు ఇస్తామని ప్రభుత్వం సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాలుష్యం లేని కంపెనీలను నెలకొల్పాలని అన్నారు. మందాపూర్ రైతులకు సిపిఎం ఎర్రజెండా అండగా ఉంటుందని అన్నారు న్యాయం కోసం రైతులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు. మండల కార్యదర్శి కే రాజయ్య కమిటీ సభ్యులు బాబురావు ప్రజా సంఘాల నాయకులు సందీప్ సంజీవ్ రైతులు తదితరులు పాల్గొన్నారు...

## సీసీ రోడ్డుపనులకు శ్రీకారం

**సిద్ధపూర్ సర్పంచ్ మొహమ్మద్ షరీఫ్**

ఝరాసంగం మనం న్యూస్ మార్చ్30 : ఝరాసంగం మండలంలోని సిద్ధపూర్ గ్రామంలో సోమవారం ఎన్ఆర్జీఎస్ పథకం కింద మంజూరైన సీసీ రోడ్ పనులను సిద్ధపూర్ సర్పంచ్ మొహమ్మద్ షరీఫ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఈమలమ్మ, చిల్లపల్లి సర్పంచ్ మల్ రెడ్డి, హఫీజ్, చున్నుసబ్, మొహమ్మద్, రామ్ రెడ్డి, ఉస్మాన్ అలీ, ఆరిఫ్, రియాజ్, మోయిజ్, ముజాహిద్, రాములు, యేసయ్య. హుసేన్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**ట్రాఫిక్ సిఐ మురళి**




వర్గల్ మార్చ్ 30 మనం న్యూస్: వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాలని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి సూచించారు. సోమవారం గౌరారం లోని కావేరి యూనివర్సిటీలో విద్యార్థులకు రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సును నిర్వహించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెంటును తప్పకుండా ధరించాలన్నారు. అలాగే కార్లు నడిపే డ్రైవర్ తో సహా అందరూ సీట్ బెల్టును వినియోగించుకోవాలని సూచించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ స్పీడు లిమిట్లను పాటించాలన్నారు. కావేరి యూనివర్సిటీలోని 300కు పైగా విద్యార్థులతో ట్రాఫిక్ క్రమశిక్షణను పాటించేందుకు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి, విద్యాలయ డైరెక్టర్ హర్ష పోల్సాని, ప్రతినిధులు శ్రీనివాస్, ప్రతాప్ కుమార్ రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## షార్ట్ సర్క్యూట్ తో అర్ధరాత్రి అగ్నిప్రమాదం

**నాలుగు బైకులు దగ్ధం**

ఐడిఏ బొల్లారం, మార్చి 30 ,(మనం న్యూస్) : బొల్లారం పారిశ్రామిక వాడలోని పెద్దమ్మ దేవాలయం ప్రక్కన కాలనీలో అర్ధరాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఉన్నాయి. ఉమామహేశ్వరరావుకు చెందిన మూడంతస్తుల భవనంలో 16 పోర్షన్లలో 16 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఆదివారం అర్ధరాత్రి 2:30 గంటల సమయంలో భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న ప్యానెల్ బోర్డులో షార్ట్ సర్క్యూట్ సంభవించడంతో మంటలు చెలరేగాయి. చుట్టుపక్కలకు మంటలు వ్యాపించడంతో అక్కడే ఉన్న 4 బైకులు కాలి బూడిదయ్యాయి. అక్కడే ఉన్న సందారం దొర అనే వ్యక్తి స్థానికులకు సమాచారం అందించారు. వెంటనే అప్రమత్తమై బిల్డింగ్ లోని 60 మంది వ్యక్తులను వెనుక,ముందు గేట్ల నుంచి బయటకు పంపించి కాపాడారు. స్థానికులు వెంటనే డయల్ 100 కాల్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పెట్రోలింగ్ సిబ్బందితో సహాయక చర్యలు చేపట్టారు. హైడ్రా డిజాస్టర్ మేనేజ్మెంట్ ,ఫైర్ ఇంజన్ సహాయంతో ఎగిసిపడుతున్న మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని పోలీసులు తెలిపారు.





## 'శ్రీ సాయి ఇంటీరియర్ వర్క్స్' కార్యాలయాన్ని ప్రారంభించిన బిజెపి పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి

ఐ డి ఎ బొల్లారం , మార్చి,30,(మనం న్యూస్) : బొల్లారం 272 డివిజన్ పరిధిలోని వైఎస్ఆర్ కాలనీ గండిగూడెం రోడ్డులో సాయి నూతనంగా ఏర్పాటు చేసిన 'శ్రీ సాయి ఇంటీరియర్ వర్క్స్' కార్యాలయాన్ని ఆదివారం సాయంత్రం బిజెపి బొల్లారం పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "యువత ఇలా స్వయం ఉపాధి రంగాల్లో రాణించడం అభినందనీయం. సాయి ప్రారంభించిన ఈ ఇంటీరియర్ ఆఫీస్ దినదినాభివృద్ధి చెందాలని, అత్యాధునిక డిజైన్లతో వినియోగదారుల మనసు గెలుచుకుంటూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. సాయి కుటుంబానికి ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయి కుటుంబ సభ్యులు, ఆత్మీయ మిత్రులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలు తెలుసు కుంటా! గ్రామాభివృద్ధికి కృషి చేస్తా!

### సర్పంచి రాథోడ్ విశ్వనాథ్

జహీరాబాద్ మార్చి 30 మనం న్యూస్: గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తెలుసుకుని, ఆ సమస్యలను పరిష్కరించడానికి తమ వంతుగా కృషి చేస్తానని గోటిగార్ పల్లి గ్రామ సర్పంచి రాథోడ్ విశ్వనాథ్ అన్నారు. గ్రామాన్ని సమూలంగా అభివృద్ధి చేస్తూ, గ్రామంలో కావలసిన మౌలిక వసతుల కల్పనలకు మొదటి ప్రాధాన్యతనిస్తున్నామని ఆయన చెప్పారు. సోమవారం నాడు జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలంలోని గొట్టిగార్ పల్లి గ్రామ గొల్ల, కుర్మా కాలనిలో స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు ద్వారా కేటాయించిన 5 లక్షల నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు గ్రామ సర్పంచి రాథోడ్ విశ్వనాథ్, బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు లక్ష్మాపురం భూమన్న బృందం టెంకాయకొట్టి భూమిపూజ చేసి, నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 100 శాతం అమలు చేసి, గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని, గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మాణిక్ రావు 5 లక్షలు కేటాయించారని, త్వరలో మరిన్ని పనులను స్థానిక ఎమ్మెల్యే చొరవతో చేపడతామని, గ్రామ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు మొహమ్మద్ సాదఖ్ అలీ, అనసుజమ్మ తుక్కప్ప, జిల్లా సీనియర్ నాయకులు లక్ష్మాపురం భూమన్న, మాజీ ఉప సర్పంచి వాసు నాయక్, సాగునీటి కమిటీ ఛైర్మన్ ఎల్లారెడ్డి, డీలరు బల్వంత్ రెడ్డి, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలు, సౌకర్యాలు సిఐటియుతోనే సాధ్యం

**కార్మిక సంక్షేమమే సిఐటియు లక్ష్యం**

**సిఐటీయూలో చేరిన బిఎంఎస్, హెచ్ఎంఎస్ నాయకులు**




జహీరాబాద్ మార్చి 30 మనం న్యూస్: జిల్లాలోని అనేక పరిశ్ర మల్లో సిఐటియు ఆధ్వర్యంలోనే మెరుగైన వేతన ఒప్పందాలు, సౌకర్యాలు సాధిస్తున్నామని, కార్మికుల సంక్షేమమే సిఐటియు లక్ష్యంగా పనిచేస్తోందని ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు బీరం మల్లేశం ఉద్ఘాటించారు. కార్మికుల హక్కులు,సమస్యల పరిష్కారానికి సిఐటియూ పెద్ద ఎత్తున ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తోందని, ఉద్యమాలు పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవడం సాధ్యమవు తోందని అందుకు సిఐటియు ఆధ్వర్యంలో అనేక పరిశ్రమల్లో మెరుగైన వేతన ఒప్పందాలు చేయడం ద్వారా కార్మికులు యాజమాన్యాల మెడలు వంచి హక్కులు సాధించి పెడుతున్న సంఘం సిఐటియు మాత్ర మేనని ఆయన పునరుద్ఘాటించారు. కోహీర్ మండలం కవేలి చౌరస్తా రాక్ వూల్ పరిశ్రమ కార్మిక సంఘం ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన సిఐటియూ కార్మిక సంఘం కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ఆయన ప్రసంగించారు. ఈ సమావేశానికి జహీరాబాద్ డివిజన్ సిఐటియూ క్లస్టర్ కన్వీనర్ ఎస్ మహిపాల్ అధ్యక్షత వహించగా, వివిధ కార్మిక సంఘాల ప్రధాన కార్యదర్శులు, నాయకులు నర్సయ్య, నారాయణ, జనార్ధన్ రెడ్డి, ప్రశాంతి, సందీప్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం మాట్లాడుతూ కార్మికులు హక్కుల కోసం ఐక్యం కావాలని పరిశ్రమల్లో కేవలం సిఐటియు మాత్రమే మెరుగైన వేతన ఒప్పందాలు సౌకర్యాలు సాధిస్తున్న విషయం జగమెరిగిన సత్యం అని అందుకు, ఆకర్షితులై రాకూల్ పరిశ్రమలో బిఎంఎస్ హెచ్ఎంఎస్ యూనియన్ల నుండి సిఐటియులో చేరడం శుభపరి ణామన్నారు. రాబోయే ఎన్నికల్లో రాకూల్ పరిశ్రమ ఎన్నికల్లో కూడా సిఐటియు ఘనవిజయం సాధించేయడం ద్వారా మెరుగైన వేతనం ఒప్పందం సౌకర్యాల సాధనకు,యాజమాన్యం మెడలు వంచడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ సమావేశంలో బిఎంఎస్ రాక్ వూల్ సెయింట్ (గోబెన్), బిఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు, రాక్ వూల్ జనరల్ సెక్రెటరీ ఎన్.జనార్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్, హెచ్ఎంఎస్ మాజీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కిష్టయ్య, నాయకులు మానయ్య, రంజిత్ రెడ్డి తదితరులను సిఐటీయూ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బీరం మల్లేష్ సిఐటియూ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జహీరాబాద్ క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్ వివిధ యూనియన్ల ప్ర ధాన కార్యదర్శులు, నాయకులు జనార్ధన్ రెడ్డి, ప్రశాంత్, కిష్టయ్య, మానయ్య, రంజిత్ రెడ్డి, శ్రీకాంత్ శివరామరావు, మంజూరలి తదితరులు ఉన్నారు.



# సబ్సిడీ పై పశుగ్రాస విత్తనాలు సిద్ధం

**వేసవిలో పశుగ్రాస కొరత అధిగమించడానికి**

**పశుపోషకులకు మంచి అవకాశం.. డా పి పెంటయ్య, అసిస్టెంట్ డైరెక్టర్**

కోదాడ, మార్చి 30(మనం న్యూస్): పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలలో సబ్సిడీ పై పశుగ్రాస విత్తనాల అందుబాటులో ఉన్నాయి కావున పశుపోషకులు సద్వినియోగం చేసుకోగలరని ప్రాంతీయ వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి పెంటయ్య అన్నారు. అనంతరం డాక్టర్ పి పెంటయ్య మాట్లాడుతూ వేసవి వస్తుందంటేనే పశుపోషకుల గుండెల్లో భయం మొదలవుతుంది. భగ భగ మండే ఎండలతో పోటీగా మండే గడ్డి ధరలకు, గడ్డి కొనలేక, పశువుల్ని బైట తోలి మేపడానికి పచ్చిక లేక, ఎండ తాకిడి ఒక వైపు రోడ్డు ప్రమాదాలు, కరెంట్ తీగలు నీరు నిండిన బావులు ఒక వైపు పశువుల ప్రాణాలు తీయడానికి సిద్ధంగా ఉండడమే భయానికి కారణం. ఇలాంటి విపత్కర పరిస్థితులను అధిగమించడానికి పంట కోయగానే భూమి వనరులు ఉన్న పశు పోషకులు గడ్డి జొన్న పెంచుకొని వేసవిలో గడ్డికొరత అధిగమించడానికి ప్రభుత్వం 75 శాతం సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలను పశువైద్యశాలల్లో పంపిణీకి సిద్ధంగా ఉంచింది అన్నారు. అన్ని కాలాలను తట్టుకొని పెరిగే ఈ గడ్డి జొన్న భూమి ఉన్న రైతులతో పాటు భూమిలేనివారు కౌలు భూమిలో కూడా వేసుకోవచ్చుని గడ్డి కొనడం కంటే పెంచిన ఖర్చు చాలా తక్కువని సూచించారు. ప్రత్యేకమైన పశుగ్రాస జొన్న గడ్డి పశువులకు కావలసిన శక్తి పీచు ఇతర మూలకాలు కలిగిన బలమైన పచ్చిమేత అని ఏపాటి కొద్దిగా సౌకర్యాలున్నా రైతులు ఆలస్యం చేయకుండా గడ్డిజొన్న సాగుచేసుకోవాలని అన్నారు. పశువుకి ఆరోగ్యం, పాలదిగుబడి పుష్కలం, రైతుకేమో అదనపు ఆదాయం పశోషకులకేమో ఖర్చు తగ్గి లాభాలను పెంచే పచ్చి పశుగ్రాసాన్ని ప్రతి ఒక్కరూ వేసుకోవాలని సూచించారు.

# హుగ్గెల్లి తాండాలో అగ్నిప్రమాదం రూ. 4.50లక్షలు నగదు దగ్ధం



జహీరాబాద్ మార్చి 30 మనం న్యూస్: జహీరాబాద్ మండలం హుగ్గెల్లి తాండాలో సోమవారం నాడు జరిగిన అగ్నిప్రమాదం లో 4.50 లక్షల రూపాయలు నగదుతో పాటు నిత్యావసర సరుకులు, పట్టా పాసుపుస్తకం, దుస్తులు, వంటపాత్రలు దగ్ధమయ్యాయి. విద్యుత్తు షార్టుసర్క్యూట్ వల్లే ఈ సంఘటన సంభవించిందని స్థానికులు తెలిపారు. ఈ సంఘటనలో ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యింది. ఈ సంఘటనలో హుగ్గెల్లి తాండాకు చెందిన రాథోడ్ లక్ష్మణ్ కుమారుడు రాథోడ్ కృష్ణ ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఇది గమనించిన ఇంటి ప్రక్కన ఉన్న వారు వెంటనే గ్రామ పంచాయతీ లో ఉన్న సర్పంచుకు తెలపడంతో, వెంటనే అప్రమత్తమయ్యి అగ్ని మాపక సిబ్బందికి, పోలీసు, రెవిన్యూ శాఖల వారికి మొబైల్ ఫోన్ ద్వారా తెలియజేయడం జరిగింది. గ్రామస్తుల సహకారంతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు సహాయం చేశారు. ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని తెలిసింది. ఈ సంఘటనలో జరిగిన నష్టానికి ఇంటి యజమాని కృష్ణ కన్నీటి పర్యంతం అయ్యారు. గ్రామ సర్పంచి తక్షణమే నిత్యా వసర సరకులు ఇప్పిస్తానని బాధితుడిని ఓదార్చడం జరిగింది.

# విద్యుత్తు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చౌటుప్పల్, మార్చి 30 (మనం న్యూస్) : విద్యుత్తుశాఖలో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జాక్ ఛైర్మన్ ఎస్.విజయ్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ విద్యుత్తు ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు సోమవారం చౌటుప్పల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధన కోసం డివిజన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ ఆర్టిజన్లుగా గుర్తించబడని 136 మంది సొసైటీ ఉద్యోగులను వెంటనే ఆర్టిజన్లుగా గుర్తించాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్తుశాఖలో పనిచేస్తు న్న ప్రయివేట్ బిల్ కలెక్టర్లు, పీసీఏలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎస్పీఎంలలో పనిచేస్తున్న కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలన్నారు. ఈ ధర్నాకు అన్ని యూనియన్ల నాయకులు మద్దతు తెలిపారు. మద్ద తు తెలిపిన వారిలో కన్వీనర్ పవన్‌కుమార్, యూని యన్ నాయకులు మీర్జా షకీల్ బేగ్, వి.వెంకన్న, జె.వెంకటేశ్వర్లు, బోయ మల్లేష్, సూర్యనారాయణ, బిక్షపతి, ఎమ్.డి.జహంగీర్ ఉన్నారు. చౌటుప్పల్ డివిజన్ ఆర్టిజన్లు వెంకటేశ్వర్, మహేష్, వెంకన్న, శ్రీనివాస్, లక్ష్మయ్య, అంజయ్య, ధనుంజయ, దేవేందర్, విజయ్, కృష్ణవేణి, అనిత పాల్గొన్నారు.

